# దేవుని గూర్చిన అధ్యయనం

## తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు,
## పరిశుద్ధాత్మ దేవుడు

Printed and Published in India
by Truth for Today World Mission School,
2209 Benton, Searcy, Arkansas 72143
Eddie Cloer, Editor

Authors include Eddie Cloer, Raymond Kelcy, Roy H. Lanier, Sr., David Lipe, Hugo McCord, Owen D. Olbricht, Martel Pace, Coy Roper, David Roper, Tommy South, and Duane Warden.

కాపీరైట్ హక్కులు గల బైబిలు సొసైటి ఆఫ్ ఇండియా, బెంగుళూరువారిచే ప్రచురింపబడిన తెలుగు పరిశుద్ధ గ్రంథంనుండి లేఖన భాగాలు తీయబడ్డాయి.

కవర్ పైన – క్రీ.శ. 60లో సంభవించిన భూకంపములో కొలస్సీ పట్టణము సంపూర్ణముగా నాశనమయింది. తరువాత కొలస్సీ పట్టణము ఒక చిన్న గ్రామంగా వెలసింది, ఆఖరికి 8వ శతాబ్దములో అది  నిర్జన ప్రదేశముగా విడచిపెట్టబడినది. ప్రస్తుతం పురశిల్పవస్తు స్థలాలలో త్రవ్వకముకాని వాటిలో మిగిలియున్న  చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఒక మట్టి దిబ్బగా ఉన్నది.

చదవడం, సువార్త ప్రకటించడం అనే గొప్ప పనుల్లో – సువార్తికులను, ఉపదేశకులను, నమ్మకమైన క్రైస్తవులను ప్రోత్సహించుటకుగాను ట్రూత్ ఫర్ టుడే (ISSN 0744–8562) అనే పత్రిక రూపింపబడింది. సత్య ప్రచురణ, పునరుద్ధరణ ఆదర్శం అనేవాటి ప్రత్యేకతను తెలియజేసే సంగతులనే యిందులో చర్చించడానికి శ్రద్ధగా ప్రయత్నించడమయ్యింది.

ట్రూత్ ఫర్ టుడే వర్ల్డ్ మిషన్ స్కూలు లాభరహితమైనదై క్రీస్తు సంఘాలచేత సపోర్టు చేయబడుతుంది. ప్రపంచంలోని 150 దేశాలకు సువార్త సాహిత్యాన్ని మేము వ్యాపింపజేస్తున్నాం. ఈ ప్రయాసలో ఉన్న బహు గొప్పదైన వ్యయంవలన, ఆర్థిక సహాయ సంబంధమైన విన్నపాలను గ్రాంట్ చేయడం అసాధ్యమని చెప్ప చింతిస్తున్నాం.

(ఫర్ ప్రయ్‌వేట్ సర్కులేషన్ ఓన్లీ)

ప్రభువునందు ట్రూత్ ఫర్ టుడే వర్ల్డ్ మిషన్ స్కూల్‌వారి వందనములు. ఈ విశేషమైన పాఠాలు మీకు ప్రయోజనకరంగా ఉన్నాయని మేము నిరీక్షిస్తున్నాం. ఈ పాఠాలను మీరు చదివి ఆనందించాలనేది మాత్రమే కాక మీ నిమిత్తము దేవుని కోరిక యేమైయుందోననీ, ఆయన ఆజ్ఞలకు విధేయులైనప్పుడు మీరు పొందే ఆత్మ సంబంధమైన ఆశీర్వాదాలు ఏవనిన్నీ గ్రహించాలనేదే మా కోర్కెయైయుంది. మీరు సిద్ధపడి సువార్తను యితరులకు ప్రకటించుటకు, ఉపదేశించుటకు సహాయపడేలా ఈ పుస్తకం ఉద్దేశింపబడింది.

మీరు మా పుస్తకములను పొందుచున్నయెడల కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా మీరు పొందుచున్నారని దృఢపరుస్తూ మాకు వ్రాయమని కోరుతున్నాం. మీరు ఈ పాఠాలను ఎలా ఉపయోగించుతున్నారో తెలుసుకోగోరుచున్నాం. మీరు వ్రాయునప్పుడు మీ పేరు, మీ పూర్తి చిరునామా సరిగా వ్రాయండి. ప్రత్యేకించి మీ చిరునామాలో మార్పు ఉన్నయెడల వెంటనే మాకు తెలియజేయండి.


మా అడ్రస్సు:

ట్రూత్ ఫర్ టుడే,

Post Bag No. 5311

శివాజినగర్

బెంగుళూరు – 560 001


బైబిల్లు, పాటల పుస్తకాలు, ధనం లేక ట్రూత్ ఫర్ టుడేకి సంబంధించని యితర రచనలను పంపించ వీలుపడదని విచారముతో తెలుపుతున్నాం. ఏలయనగా ఈ బైబిలు పాఠాలను మీకు పంపుటకు మా దగ్గర ఉన్న ఆర్థిక వనరులన్నిటినీ వ్యయపరుస్తున్నాం. ఈ రచనలు మీకు క్రీస్తు సంఘ సభ్యులచే ఉచితంగా ఇవ్వబడ్డాయి.

# పీఠిక

“దేవుని” గూర్చిన అధ్యయనముల సంగ్రహమును మీకు అందించుట మా ధన్యతగా భావించుచున్నాము. దీని కంటే ఉన్నతమైన అధ్యయనము ఏది లేదు. ఈ రచనలను జాగ్రత్తగా చదివి, ఇవి బోధించు విషయములను గూర్చి ఆలోచన చేయమని మేము కోరుచున్నాము.

ఈ రచనలు దైవికమైనవని లేక మానవ రచయితల యొక్క సామాన్య బలహీనతలు దీనిలో లేవు అని మీరు ఊహించకూడదు. అయితే, దేవుడు అను అంశమును గూర్చి మాకు తెలిసిన ఉత్తమమైన మరియు అత్యంత విద్యావంతులైన అర్హతగల క్రైస్తవుల ద్వారా వ్రాయబడిన రచనలను సేకరించుటకు మేము ప్రయత్నించాము. పాత మరియు క్రొత్త నిబంధనల యొక్క ప్రేరిత రచయుతల ద్వారా మన సృష్టికర్త మనకు అనుగ్రహించిన రచనలను అర్థము చేసుకొనుటకు ఈ సంభాషణలు ఒక మార్గదర్శిగా సహాయము చేయగలవు. లేఖనములలోని దైవిక రచనల స్థానమును ఏ మానవ రచనలు కూడా, అనగా క్రీస్తునందున్న మన సహోదరుల రచనలు కూడా తీసుకొనుటకు మనము ఎన్నడును అనుమతించకూడదు; అయితే, ఈ వాల్యూంలో మేము చేర్చిన సందేశములు దేవుడు మనకు అనుగ్రహించిన సత్యమును కనుగొనుటలో మీకు సహాయము చేస్తాయి.

భూమి మీద తీసుకొనగల అత్యంత ప్రాముఖ్యమైన నిర్ణయం క్రైస్తవులగుటకు, దేవునికి మరియు ఆయన కుమారుడైన యేసు క్రీస్తుకు శిష్యులగుటకు తీసుకొనగల నిర్ణయము అయ్యున్నది. పేతురు మాటలను జ్ఞాపకము చేసుకోండి, “మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము” (అపొ. 4:12), మరియు స్వయంగా యేసు మాటలను జ్ఞాపకము చేసుకోండి, “నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు” (యోహాను 14:6).

యేసు నుండి దూరముగా కొనిపోబడుట ఒక మనిషి జీవితములో సంభవించు అతి గొప్ప విషాదమైయున్నది, ఆయనను గూర్చి పరిశుద్ధాత్మ ఇలా సెలవిచ్చాడు,

> పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ. 2:9-11).

దేవుని కుమారుడైన ప్రభువైన యేసును తృణీకరించు అవకాశమును ఏ ఒక్క మత నాయకునికి ఇవ్వవద్దు. మొదటి శతాబ్దములో తాను ఎదుర్కొనిన అబద్ధ ప్రవక్తలను

అపొస్తలుడైన యోహాను క్రీస్తు విరోధులు అని పిలిచాడు. క్రీస్తు విరోధి అను ఈ పదము క్రొత్త నిబంధనలో నాలుగు సార్లు ఉపయోగించబడింది (1 యోహాను 2:18, 22, 4:3; 2 యోహాను 7). యోహాను ఈ వాక్యభాగములన్నిటిని ఉపయోగించాడు, మరియు ప్రతిది వాక్యము లేక ఆత్మ అను పదములను బహువచనముగా ఉపయోగిస్తుంది. ప్రతి ఒక్కటి యేసు శరీర రూపములో రాలేదు అని బోధించు అబద్ధ బోధకు పడిపోయిన ప్రజలను సూచిస్తుంది. ఈ బోధకులను గూర్చి యోహాను కఠినముగా మాట్లాడాడు:

> యేసు, క్రీస్తు కాడని చెప్పువాడు తప్ప ఎవడబద్ధికుడు? తండ్రిని కుమారుని ఒప్పుకొనని వీడే క్రీస్తువిరోధి. కుమారుని ఒప్పుకొనని ప్రతివాడును తండ్రిని అంగీకరించువాడు కాడు; కుమారుని ఒప్పుకొనువాడు తండ్రిని అంగీకరించువాడు (1 యోహాను 2:22, 23).

మనము సత్యములో నిలకడగా నిలువబడునట్లు అనుదినము లేఖనములను పరిశోధిస్తూ మనము జాగ్రత్త వహించాలి. మనము లేఖనముల యొక్క అనువాదములను కూడా చూడాలి. వారికి నచ్చిన సిద్ధాంతములను బోధించుటకు లేఖనములను తప్పుగా అనువదించు ఒక అనువాదము నాకు తెలుసు. యేసు దేవుని కుమారుడు అను విషయమును చిన్నబుచ్చు విధముగా వ్రాయు ఏ అనువాదమైనా పొరపాడు ఆత్మ ద్వారా కలిగినదే. యోహాను పలికిన ఒక చివరి మాట, “మనము దేవుని సంబంధులము; దేవుని ఎరిగినవాడు మన మాట వినును, దేవుని సంబంధి కానివాడు మన మాట వినడు. ఇందువలన మనము సత్య స్వరూపమైన ఆత్మ యేదో, భ్రమపరచు ఆత్మ యేదో తెలిసికొనుచున్నాము” (1 యోహాను 4:6).

దేవుని దైవిక సత్యములో, తద్వారా, యేసు మన కొరకు తెచ్చిన రక్షణలో నిలకడగా నిలబడుదము!